## టీపీసీసీ ఉపాధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డికి చిగుర్ల సురేష్ అభినందనలు



**శెనార్తి మీడియా, నల్లగొండ**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమి టీ (టీపీసీసీ) ఉపాధ్యక్షుడిగా గుమ్మల మోహన్ రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా చిగుర్ల సురేష్ శుభా కాంక్షలు తెలియజేశారు. ఈ పదవికి ఎంపిక కావడంపై చిగుర్ల సురేష్ హర్షం వ్యక్తం చేశారు.

## అమ్మ మాట- అంగన్వాడి బాటను విజయ వంతం చేయాలి

- **జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి**

**శెనార్తి మీడియా, కరీంనగర్**

ఈ నెల 17 వరకు నిర్వహించనున్న అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం విజయవంతం చేయాలని జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి కోరారు. కార్యక్రమంలో భాగంగా మూడు సంవత్స రాలు నిండిన పిల్లలను అంగన్వాడీల్లో చేర్చే విధంగా తల్లిదండ్రు లను ప్రోత్సహించాలని ఐసిడిఎస్, స్వయం సహాయక సంఘాల సభ్యులను కోరారు. ఈనెల 17 వరకు జిల్లాలోని అన్ని ఐసిడిఎస్ ప్రాజెక్టుల పరిధిలో గల అంగన్వాడీ కేంద్రాలలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. ఐసిడిఎస్ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు ప్రతి ఇంటిని సందర్శించి పిల్లలను అంగన్వాడీలో చేర్చే విధంగా తల్లిదండ్రులతో మాట్లాడాలని అన్నారు. అంగన్వాడీ సేవలను వివరించాలని, పూర్వ ప్రాథమిక విద్యతో పాటు పోషకాహారం అందిస్తున్న విషయాన్ని తెలియజే యాలని అన్నారు. అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ టీచర్లు, ఆయాలు అన్ని అంగన్వాడీ సెంటర్లను పరిశు భ్రంగా ఉంచాలని, అవసరం లేని వస్తువులను సెంటర్ నుండి తొలగించాలని తెలిపారు. పండగ వాతావరణంలో అంగన్వాడీ కేంద్రాలను సిద్ధం చేసి పిల్లలను చేర్పించేందుకు తల్లిదండ్రులను సెంటర్ కు ఆహ్వానించాలని సూచించారు. గ్రామస్థాయిలో తల్లి దండ్రులు, స్వయం సహాయక సంఘాల సభ్యులతో ర్యాలీలు నిర్వహిస్తూ అంగన్వాడి ఆవశ్యకతను తెలియజేయాలన్నారు. అంగ న్వాడీలో అందజేస్తున్న ఆహారం, పిల్లలకు ఇస్తున్న స్టడీ మెటీరి యల్, బోధన పద్ధతులు, సిలబస్ విధానం వంటివి వారికి వివరిం చాలని తెలిపారు. సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు.

## క్రీడా పాఠశాలల్లో నాలుగో తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు

**శెనార్తి మీడియా, హైదరాబాద్**

తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ పరిధిలోని హకీంపేట్, కరీంనగర్, అదిలాబాద్ క్రీడా పాఠశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికి నాలుగో తరగతిలో చేరేందుకు విద్యార్థినీ, విద్యార్థుల నుండి దరఖా స్తులు ఆహ్వానిస్తున్నారు.ఎంపిక ప్రక్రియ మూడు దశల్లో జరుగు తుంది మండల స్థాయి: జూన్ 16 నుండి 19 వరకు జిల్లా స్థాయి: జూన్ 25, 26 తేదీల్లో రాష్ట్ర స్థాయి: జూలై 1 నుండి 5 వరకుసీట్ల వివరాలుమొత్తం 120 సీట్లు అందుబాటులో ఉన్నాయి: హకీంపేట్: బాలురు 20, బాలికలు 20 కరీంనగర్: బాలురు 20, బాలికలు 20 అదిలాబాద్: బాలురు 20, బాలికలు 20పోటీల వివరాలుశారీరక సామర్థ్య పరీక్షలు మొత్తం 27 మార్కులకు నిర్వ హిస్తారు. వీటిలో 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 800 మీటర్ల పరుగుపందెం, 6x10 మీటర్ల షటిల్ రన్, మెడిసిన్ బాల్ త్రో, వెర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్, ఎత్తు, బరువు పరీక్షలు ఉంటాయి.అర్హతలు, అవసరమైన పత్రాలు వయసు: 01-09-2016 నుండి 31-08-2017 మధ్య జన్మించిన 8 నుండి 9 ఏళ్ల వయసున్న విద్యార్థులు అర్హులు. అవసరమైన ధృవపత్రాలు: వయసు ధృవీకరణ పత్రం, నాలుగో తరగతి స్టడీ సర్టిఫికెట్, మూడో తరగతి ప్రోగ్రెస్ కార్డు, ఆధార్ కార్డు, కులం సర్టిఫికెట్, 5 ఫోటోలు.దరఖాస్తు విధానంజూన్ 7వ తేదీ నుండి దరఖాస్తు చేసు కోవచ్చు. ఆన్‌లైన్‌లో tgss. telangana . gov. in వెబ్‌సైట్ ద్వారా లేదా మొబైల్ ఫోన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. పూర్తి సమాచారం కోసం ప్రత్యేక క్యూఆర్ కోడ్‌ను కూడా అందుబాటులో ఉంచారు.పరీక్ష తేదీలు, ప్రదేశం, ఇతర వివరాల కోసం జిల్లా యువజన మరియు క్రీడా శాఖ కార్యాల యం, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియంలో సంప్రదించాలని డివైఎస్‌వో వి. శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు.

## ఎమ్మెల్యే కవ్వంపల్లికి పుట్టినరోజు శుభాకాంక్షలు



మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలి యజేశారు జిల్లా ఉపాధ్యక్షుడు కొమ్మెర రవీందర్ రెడ్డి. పేదల కోసం సేవ చేస్తూనే ఉండాలని, మంచి ఆరోగ్యంతో వందేళ్లు జీవించాలని కోరారు.

**శెనార్తి మీడియా, గన్నేరువరం**

## పేదల సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సాధ్యం...

- **నిరుపేదలు ఎవరు అధైర్య పడొద్దు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తాం...**
- **గాగిరెడ్డిపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ...**
- **హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి..**

**శెనార్తి మీడియా, చిగురుమామిడి**



కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదల సొంతింటి కల సహకారం అవుతుందని, అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఎవరు అధర్యపడవద్దని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి తెలిపారు.మంగళ వారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లి గ్రామంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,గ్రామ స్పెషల్ ఆఫీసర్ కాజా మొయినుద్దీన్ తో కలిసి ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గురు పోశారు.అనం తరం వారు మాట్లాడుతూ మండలానికి 305 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని,గాగిరెడ్డి పల్లి గ్రామానికి 15ఇండ్లు మంజూరైనట్లు చెప్పారు. ప్రభుత్వం నిరుపేదలకు కల్పిస్తున్న అవకాశాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోని వీలైనంత త్వరగా ఇల్లు నిర్మాణం చేసుకోవాలని చెప్పారు.బిఆర్ఎస్ 10ఏండ్ల ప్రభుత్వంలో చేయలేని అభివృద్ధి పనులను కాంగ్రెస్ ప్రభుత్వంలో చేస్తుంటే చూస్తూ ఓర్వలేక ప్రజలను పక్కదారి పట్టించేందుకు కుట్ర పన్నుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు సహకరిం చలే తప్ప ఇలా అర్ధరహిత విమర్శలు చేయడం మానుకోవాలని తిరుపతి రెడ్డి తెలిపారు.అనంతరం ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదా రులు నరాల శ్రీమతి, సింగిరెడ్డి జనార్ధన్ రెడ్డి,మంద వెంకటవ్వ,రావుల బ్రహ్మం,మంద వెంకటయ్యలు సీఎం రేవంత్ రెడ్డికి,మంత్రి పొన్నం ప్రభాకర్ కు ధన్యవాదాలు తెలియజే శారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి గోల్లేనా సంపత్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయిని వేణు,మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు మొహమ్మద్ షాబుద్దీన్,కా ల్వల రాజేశ్వర్ రెడ్డి,బొమ్మగాని వెంకటేశం గౌడ్, బొమ్మగాని పరశురాములు గౌడ్, గట్టు ప్రశాంత్, మాజీ సర్పంచులు సన్నిల్ల వెంకటేష్,దారవేణి మొండయ్య,రావుల సువర్ణ చారి, ఫీల్డ్ అసిస్టెంట్ శంకర్,తదిత రులు పాల్గొన్నారు.

## ఒకరిని తొక్కేయాలనుకోవడం బలం కాదు ... బలహీనతే"



- **మంత్రిపదవిని అడ్డుకున్న వారిపై కవ్వంపల్లి సతీమణి అనూరాధ పరోక్ష వ్యాఖ్యలు**

**శెనార్తి మీడియా, మానకొండూర్**

“ఒకరిని తొక్కేయాలనుకోవడం బలం కాదు, అది బలహీనతే” అని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సతీమణి అనూరాధ వ్యాఖ్యానించారు. మంగళవారం అల్గునూరులో జరిగిన ఎమ్మెల్యే జన్మదిన వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ – “కవ్వంపల్లి కుటుంబానికి బాధలు కొత్తకాదని, ఎన్నో అవరోధాలు దాటి ఈ స్థాయికి వచ్చాం. కాలం కలిసొస్తే ఆయన మంత్రిగా ఉండేవారు. అలా జరిగి ఉంటే ఈ వేడుక మరింత వైభవంగా ఉండేది” అన్నారు. మంత్రిపదవికి అడ్డుగా నిలిచిన శక్తులపై పరోక్షంగా స్పందించిన ఆమె – “ఎవరికైనా ఎదుగుదల నచ్చక అడ్డుకట్ట వేయడం వారి బలహీనత. భూమిలో విత్తు భయపడితే మొక్క ఎదగదు. మబ్బులు సూర్యుడిని కప్పిపెట్టినంత సేపే... శాశ్వతంగా కాదు. ప్రజాభిమానంతో ఎదిగే వారిని ఎవరూ అణచలేరు” అన్నారు. డాక్టర్ కవ్వంపల్లి రాజకీయాల్లోకి రావడం మొదట తనకు ఇష్టమేమీ కాకపోయినా, ఆ తర్వాత ఎదురైన ఇబ్బందులు, దుష్ప్రచారాల నడుమ ప్రజల మద్దతుతో నిలబడగలిగారని గుర్తుచేశారు. “ఇలాంటి ప్రజల కోసమే మరింత సేవ చేయాల్సిన అవసరం ఉంది” అన్నారు అనూరాధ.

## తైక్వాండో విజేతలకు బంగారు పతకాలు



**శెనార్తి మీడియా, నల్లగొండ**

రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీల్లో విజయం సాధించిన క్రీడాకారులకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం బంగారు పతకాలు అందించారు. హరిద్వార్‌లో జరగనున్న జాతీయ స్థాయి పోటీల్లో దేశానికి పతకాలు తెచ్చేలా కృషి చేయాలని విజేతలకు సూచించారు. గోల్డ్ మెడల్ సాధించిన నల్లబెట్టి మనోజ్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

## ఎమ్మెల్యే కవ్వంపల్లి జన్మదిన వేడుకలు



**శెనార్తి మీడియా, శంకరపట్నం**

కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు మంగళవారం శంకరపట్నం మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు గోపగాని బసవయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు టిపిసిసి సభ్యులు మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్ హాజరై కేక్ కట్ చేశారు. అనంతరం స్వీటు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, డైరెక్టర్ తణుకు ప్రభాకర్, మానకొండూర్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ గాజుల వెంకటేశ్వర్లు, ఆలయ కమిటీ చైర్మన్ కోరేం రాజిరెడ్డి, ఉప్పుగల్లు మల్లారెడ్డి,బండారి తిరుపతి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బొజ్జ చంద్రమౌళి,మొలంగూరి సదనందం,ఎండి షారుక్, గొట్టే మధు, మహిళా నాయకురాలు కవ్వ పద్మ, చింతరెడ్డి పద్మా రెడ్డి, నాయకులు శ్రీనివాస్, జంగిలి సంపతి, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కవ్వంపల్లి జన్మదిన వేడుకలు



**శెనార్తి మీడియా, మానకొండూర్:**

మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనా రాయణ పుట్టినరోజు సందర్భంగా జిల్లాలోని పలుచోట్ల ఘన స్వాగతం, అట్టహాసమైన వేడుకలు జరిగాయి. హైదరాబాద్ నుంచి కరీంనగర్ వస్తున్న క్రమంలో బెజ్జంకి క్రాస్‌రోడ్ వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. పటాకులు కాల్చి సంబరాలు నిర్వహించారు. క్రేన్ సాయంతో భారీ గజమాలలతో మర్యాద చేశారు. అనం తరం వేదికపై బర్త్‌డే కేక్ కట్ చేశారు. ఇక్కడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు బండిపెల్లి రాజు, మార్కెట్ కమిటీ అధ్యక్షులు పులి కృష్ణ, మర్రి ఓదెలు యాదవ్, కార్యనిర్వాహక అధ్యక్షుడు పోచయ్య ముదిరాజ్, జెల్ల ప్రభాకర్, లింగాల శ్రీనివాస్, జహంగీర్, మచ్చ కుమార్ పాల్గొన్నారు.

**గుండ్లపల్లిలో స్వాగతం**

గుండ్లపల్లి వద్ద కూడా ఎమ్మెల్యేకు కార్యకర్తలు స్వాగతం పలికారు. రోడ్డుపై పటాసులు కాల్చారు. ఇక్కడ ఉపేందర్ రెడ్డి, అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, మాతంగి అనిల్ పాల్గొన్నారు.

**అల్గునూరులో అట్టహాసంగా వేడుకలు**

అల్గునూరు చౌరస్తాలో పార్టీ శ్రేణులు ఘనంగా వేడుకలు నిర్వహించగా, కేక్ కట్ చేసిన ఎమ్మెల్యేకు భారీ గజమాలలు వేసి ఆహ్వానించారు. తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు బండారి రమేష్, బ్లాక్ అధ్యక్షుడు ఎస్సెల్ గౌడ్, గోపు మల్లారెడ్డి, తమ్మనవేణి రమేష్ యాదవ్, తుమ్మనపల్లి శ్రీనివా సరావు తదితరులు పాల్గొన్నారు.

**నుస్తులాపూర్‌లో పూజలు**

తిమ్మాపూర్ మండలంలోని నుస్తులాపూర్ గ్రామంలో ఎమ్మెల్యేకు ప్రత్యేక స్వాగతం లభించింది. అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో చేరి కేక్ కట్ చేయించారు. అనంతరం హనుమాన్ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఆలయ పూజారులు తీర్థప్రసాదాలు అందజేశారు. జిల్లా ఉపాధ్యక్షుడు కొమ్మెర రవీందర్ రెడ్డి, నాయకులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, బుదారపు శ్రీనివాస్, ఎస్. కొండల్ రావు, కొత్త తిరుపతిరెడ్డి, ఎలకపల్లి సంపత్, చింతల లక్ష్మా రెడ్డి, గంకిడి లక్ష్మారెడ్డి, మాచర్ల అంజయ్య గౌడ్, గోగూరి నరసింహారెడ్డి, గుజ్జుల రవీంద్ర రెడ్డి, దావు సంపత్ రెడ్డి తది తరులు పాల్గొన్నారు.

## బాలల భవిష్యత్తు బలపడాలి



**వేములవాడ, శెనార్తి మీడియా:** రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని న్యూ అర్బన్ కాలనీలో ఈరోజు బడిబాట కార్యక్రమం నిర్వహించగా, నూతనంగా నలుగురు విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ – "కార్పొరేట్ పాఠశాల లకు దీటుగా ఆధునిక బోధన పద్ధతులతో ప్రభుత్వ ఉపాధ్యాయులు విద్యార్థుల సమగ్ర వికాసానికి కృషి చేస్తున్నారు. నాణ్యమైన విద్యతోపాటు మధ్యాహ్న భోజనంలో పౌష్టికాహారం, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు, స్కాలర్‌షిప్‌లు, రోజూ అల్పాహారంగా రాగి జావా, ప్రతి నెల వైద్య పరీక్షలు, శుభ్రమైన త్రాగునీరు, టాయిలెట్ సౌకర్యం, ఆటస్థలం వంటి మౌలిక వసతులు ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్నాయని" పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ బాలల స్వస్థ్య కార్యక్రమంలో భాగంగా వైద్యుడు డాక్టర్ ప్రభాకర్, ఫార్మాసిస్ట్ దివ్య, ఉపాధ్యాయులు దుర్వేటి లక్ష్మీనారాయణ, అంగన్వాడి ఉపాధ్యాయురాలు పులి శారద, లిక్కిడి మంజుల తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడలో సీసీ రోడ్లకు శంకుస్థాపన



**వేములవాడ, శెనార్తి మీడియా:** వేములవాడ పట్టణంలోని 7, 8, 11, 12వ వార్డుల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి, పలు అభివృద్ధి పనులకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని పలు వార్డులకు రూ.28 కోట్లకు పైగా నిధులు మంజూరైయినట్టు తెలిపారు. రాజన్న ఆలయ అభివృద్ధి దిశగా వేగంగా అడుగులు వేస్తున్నామని, మౌలిక వసతులు మరింత మెరుగుపర్చనున్నట్టు చెప్పారు. వేములవాడ మూలవాగు మురుగు నీటిని మళ్లించేందుకు రూ.9 కోట్లతో ప్రత్యేక ప్రాజెక్టును ప్రారంభించనున్నట్టు తెలిపారు.ఈ కార్యక్ర మంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, సెస్ డైరెక్టర్ నామాల ఉమా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగరం వెంకట స్వామి, కాంగ్రెస్ నాయకుడు సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ తదితరులు